క్లుప్తంగా

ఘనంగా యోగి వేమన జయంతి



వెంకటాచలం: మండలంలోని సరస్వతీనగర్ వద్ద ఉన్న ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రంలో యోగి వేమన జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. యోగి వేమన చిత్ర పటానికి కేంద్రం డైరెక్టర్ మాడభూషి సంపత్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగి వేమన తేట తెలుగు పదాలతో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో తన కవిత్వంతో సమాజాన్ని జాగృతం చేశారని కొనియాడారు. నేటి తరం కవులకు యోగి వేమన కవిత్వం ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రంలోని విద్యాత్మక, కార్యనిర్వాహక సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా గంధ మహోత్సవం



నెల్లూరు(వీఆర్సీసెంటర్): వెంకటేశ్వరపురంలోని ఖాదర్‌వలిబాబా దర్గాలో శుక్రవారం రాత్రి 47వ గంధ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. మొదట బాబా గంధాన్ని, జెండాలను ఊరేగింపుగా దర్గా వద్దకు తీసుకొచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు, గంధాన్ని అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకురాలు బీబీజాన్, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

నరసింహకొండపై వేలం పాటలు



నెల్లూరు రూరల్: రూరల్ పరిధిలోని నరసింహకొండపై ఉన్న శ్రీవేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శుక్రవారం వివిధ హక్కులకు సంబంధించి వేలం పాటలు నిర్వహించారు. వాహన పార్కింగ్, టోల్‌గేట్, కొబ్బరికాయలు, పూజా సామగ్రి విక్రయ హక్కులకు, తాత్కాలికంగా దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో వేలం పాటలు జరిగాయి. రూ.51,74,499కు వేలం ఖరారైంది. మరికొన్నింటికి వేలం వాయిదా పడింది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, ఈఓ గిరికృష్ణ మాట్లాడుతూ గతంలో కన్నా ఈ ఏడాది రూ.4,95,399 రాబడి వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఆ శాఖ ఇన్‌స్పెక్టర్ సుధీర్, ఆలయ పాలకమండలి సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

మహాసభ వాయిదా

నెల్లూరు(వీఆర్సీసెంటర్): ఈనెల 21వ తేదీన నిర్వహించ తలపెట్టిన యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రెండో రాష్ట్ర మహాసభను అనివార్య కారణాలతో వాయిదా వేశామని ఆ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుమన్, మహేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సభ ఈనెల 28వ తేదీన ఆదివారం నగరంలోని జెట్టి శేషారెడ్డి భవనంలో జరుగుతుందన్నారు.

26న 'పోలూరి' శతజయంతి సమావేశం

నెల్లూరు(బృందావనం): పద్య కళాపరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన పురమందిరం ప్రాంగణంలోని వర్ధమాన సమాజం హాల్లో (జూనియర్ ఆర్‌ఎల్ రెడ్డి భవనం) బ్రహ్మశ్రీ పోలూరి హనుమజ్జానకీరామశర్మ శతజయంతి ఉత్సవ మూడో సమావేశం జరుగుతుందని నిర్వాహకులు వేదం రాధాకృష్ణమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 6 గంటలకు పరిషత్ అధ్యక్షుడు మెట్టు రామచంద్ర ప్రసాద్ అధ్యక్షతన జరిగే సమావేశంలో హనుమజ్జానకీరామశర్మ రచించిన త్రిపురా రహస్య జ్ఞానఖండసారము - బాలప్రియ వ్యాఖ్యాన సహితం గ్రంధంపై విశ్రాంత ఆంధ్రోపన్యాసకులు కె.గిరిజాలక్ష్మి ఉపన్యసిస్తారన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

ఆర్థిక సాయం అందజేత

నెల్లూరు(వేదాయపాళెం): ఇటీవల రోడ్డు ప్రమాదంలో గిరిజన యువకుడు దాసరి శ్రీనివాసులు మృతి చెందాడు. అతని కుటుంబానికి ఐటీడీఏ అధికారులు రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కొండాయపాళెం గేటు సమీపంలోని ఐటీడీఏ కార్యాలయంలో శుక్రవారం బాధిత కుటుంబానికి రూ.10 వేల చెక్కును పీఓ మందారాణి ఇచ్చారు. ఈ సందర్భంగా ఏపీ ఎరుకల సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లగొండల శివ మాట్లాడుతూ గిరిజన కుటుంబానికి ఆర్థిక సాయం చేయడంపై కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏపీ ఎరుకల సేవా సంఘం నేతలు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి పెద్దపీట

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

వెంకటాచలం: రాష్ట్రంలో మహిళా సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. వెంకటాచలంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 337 మంది మహిళలకు గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసే ప్రతి పథకంలోనూ మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారని తెలిపారు. అమ్మ ఒడి, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా ఇలా ప్రతి పథకంలోనూ మహిళలను లబ్ధిదారులుగా చేర్చి ఆయా కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని వివరించారు. తాను ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు, ప్రస్తుత జగనన్న పాలనలో కలిపి సర్వేపల్లి నియోజకవర్గంలో మొత్తం 27 వేల మందికి ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ చేశామని తెలిపారు. కట్టెల పొయ్యిపై వంట చేస్తూ మహిళలు కష్టాలు పడకూడదనే ఆలోచనతోనే అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. గ్యాస్ కనెక్షన్లకు దరఖాస్తు చేసుకున్న కొందరు మహిళలకు సాంకేతిక కారణాలతో మంజూరు కాలేదని, రెండు వారాల్లో మిగిలిన లబ్ధిదారులకు కూడా పంపిణీ చేస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీల పెత్తనంతో కొందరికి మాత్రమే అన్ని సంక్షేమ పథకాలు అందేవని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి న్యాయం జరుగుతుందన్నారు. పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, రైతు భరోసా, తదితర పథకాలను పారదర్శకంగా అమలు చేస్తుండడంతో ప్రజలు జగనన్న పాలనను మళ్లీ ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీలు కనుపూరు కోదండరామిరెడ్డి, పచ్చబట్ల మస్తానయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య, మండలాధ్యక్షుడు కొణిదెన మోహన్‌నాయుడు, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ కోడూరు ప్రదీప్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ వేమారెడ్డి రఘునందన్‌రెడ్డి, నాయకులు కొణిదెన విజయభాస్కర్‌నాయుడు, విజయకుమార్‌రెడ్డి, మందల పెంచలయ్య, చీకుర్తి నరసయ్య, షేక్ షాజహాన్, పీఎంకే భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ శ్రీప్రియ, తదితరులు పాల్గొన్నారు.

31లోగా ఈ క్రాప్‌ను పూర్తి చేయాలి



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారిణి సత్యవాణి

ఇందుకూరుపేట: ఈ నెల 31లోగా ఈ క్రాప్ నమోదును పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయాధికారిణి సత్యవాణి గ్రామ వ్యవసాయ సహాయకులను ఆదేశించారు. ఇందుకూరుపేట వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని మండల వ్యవసాయాధికారులతో స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకుల కార్యాలయంలో శుక్రవారం ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్బీకేల ద్వారా రైతులకు అందిస్తున్న ఎరువులు, విత్తనాలు, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ-కేవైసీని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సంరక్షణ విభాగం సహాయ వ్యవసాయ సంచాలకులు నర్సోజీ, విత్తన విభాగం వ్యవసాయాధికారిణి మంజుల, స్థానిక ఏడీ రాజ్‌కుమార్, ఇందుకూరుపేట, తోటపల్లిగూడూరు, ముత్తుకూరు మండలాల ఏఓలు రఘునాథ్‌రెడ్డి, జ్యోత్స్నారాణి, శిరీషారాణి, తదితరులు పాల్గొన్నారు.

కులగణన సర్వేకు ప్రజలు సహకరించాలి



కోవూరు: కులగణన సర్వేను పరిశీలిస్తున్న డీఆర్డీఏ పీడీ సాంబశివారెడ్డి



మనుబోలు: కుల గణన సర్వే చేస్తున్న సచివాలయ సిబ్బంది

కోవూరు: కుల గణన సర్వేకు ప్రజలు సహకరించాలని డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబశివారెడ్డి కోరారు. కోవూరులోని సచివాలయం-1 పరిధిలో శుక్రవారం ప్రారంభించిన కులగణన సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 28వ తేదీ వరకు కులగణన సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సర్వేతో కుటుంబ ఆర్థిక స్థితిగతులను పూర్తిగా తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. సర్వే వివరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి ప్రణాళికల్లో చేర్చేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. సర్వేకు ఎటువంటి పత్రాలు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. గతంలో బీహార్ రాష్ట్రంలో మాత్రమే ఈ సర్వే జరిగిందని, ప్రస్తుతం మన రాష్ట్రంలో సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. సర్వేపై ప్రజలు ఎటువంటి అపోహలు పెట్టుకోవాల్సిన అవసరం లేదన్నారు. దీని వలన వారికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. వలంటీర్లు వారికి కేటాయించిన కుటుంబాల వివరాలను పారదర్శకంగా సర్వేలో పొందుపరచాలన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ శ్రీహరి, ఏపీఎం వెంకటస్వామి, సీసీ శౌరి ఉన్నారు.

కుల గణన సర్వే ప్రారంభం

మనుబోలు: మండల కేంద్రమైన మనుబోలులో కుల గణన సర్వేను శుక్రవారం ప్రారంభించారు. సచివాలయ సిబ్బంది తొలుత బీసీ కాలనీలో ఇంటింటికి వెళ్లి వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 28 వరకు కుల గణన సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. సర్వే సందర్భంగా ఇళ్లలో లేని వారు ఫిబ్రవరి 5 వరకు సచివాలయంలో వివరాలు నమోదు చేసుకోవచ్చని చెప్పారు. కుల గణన సర్వే సిబ్బందికి ప్రజలు సహకరించి వివరాలు అందజేయాలని కోరారు. ఈ సర్వేలో వెల్ఫేర్ అసిస్టెంట్ సుబ్బులక్ష్మి, వలంటీర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



ఇందుకూరుపేట: జగదేవిపేటలో..

ఇందుకూరుపేట: మండలంలో కుల గణన సర్వేను శుక్రవారం ప్రారంభించారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఇంటింటికి వెళ్లి వివరాలను సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కే నాగేంద్రబాబు మాట్లాడుతూ కుల గణన సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు.

పశువిజ్ఞాన బడి



మాట్లాడుతున్న ఏడీ కృష్ణమౌర్య

కోవూరు : పెయ్య దూడలు సరైన సమయంలో ఎదకు రావాలంటే బలవర్ధకమైన దాణాను అందించాలని పశుసంవర్థక శాఖ ఏడీ కృష్ణమౌర్య తెలిపారు. స్థానిక శాంతినగర్‌లోని పశువైద్యశాల సమావేశ మందిరంలో పశువిజ్ఞాన బడి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్లు నిండిన, 150 నుంచి 200 కేజీల వరకు బరువు ఉన్న పెయ్య దూడలు ఎదకు వస్తాయన్నారు. అందుకు పెయ్యదూడలకు మినరల్ మిక్చర్, దాణాను సమపాళ్లలో అందించాలని సూచించారు. రెండేళ్లకు ఎదకు రాకపోతే సమీపంలోని పశు వైద్యులను సంప్రదించాలన్నారు. పశువులకు వచ్చే సీజనల్ వ్యాధులపై రైతులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఏఏ సజ్జద్, రైతులు పాల్గొన్నారు.

గొల్లపల్లికి సన్మానం



ఇందుకూరుపేట: ఏపీఎల్డీఏ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్‌ను పున్నూరులోని ఆయన నివాసంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పులి శ్రీనివాసులుయాదవ్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. విజయ్‌కుమార్‌ను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, కోవూరు నియోజవర్గ వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు నల్లపరెడ్డి రజత్‌కుమార్‌రెడ్డితో పాటు విజయ్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు.

గొబ్బెమ్మ గ్రామోత్సవం



మనుబోలు: మండల కేంద్రమైన మనుబోలులో గొబ్బెమ్మ గ్రామోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి నెల ప్రారంభం నాటి నుంచి మహిళలు గొబ్బెమ్మలు ఆడి దాని ద్వారా వచ్చే నగదు, వంట సామగ్రితో చివరి రోజు గొబ్బెమ్మ ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. అందులో భాగంగా చంద్రమౌళినగర్ పోలేరమ్మ రచ్చ, గొబ్బెమ్మ చావిడి, అరుంధతీయవాడ వద్ద గొబ్బెమ్మలను కొలువుదీర్చి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం గొబ్బెమ్మలను ప్రత్యేకంగా అలంకరించి ట్రాక్టర్‌పై కొలువుదీర్చి గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం గొబ్బెమ్మను గ్రామ సమీపంలోని కమాల్ వంతెన వద్ద కండలేరులో నిమజ్జనం చేశారు.

నేడు వల్లూరులో మంత్రి కాకాణి పర్యటన

ముత్తుకూరు: మండలంలోని వల్లూరు పంచాయతీలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి శనివారం పర్యటించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు రామాపురంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. అనంతరం పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తారని తెలిపారు.

పూడ్చిపెట్టిన శవం వెలికితీత

పొదలకూరు : పూడ్చిపెట్టిన శవాన్ని వెలికితీసి శవపరీక్ష నిర్వహించిన ఘటన మండలంలోని మరుపూరు ఎస్సీ కాలనీలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాలు.. మరుపూరు ఎస్సీ కాలనీకి చెందిన గంధం రమేష్(51) అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఈ నెల 11న మృతి చెందగా కుటుంబ సభ్యులు శవాన్ని పూడ్చి పెట్టారు. ఈ నెల 14న రమేష్ మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులు పోలీసులకు రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆర్‌ఎంపీ వైద్యుడు ప్రాథమిక వైద్యంలో భాగంగా అధిక డోసు సూది మందు ఇవ్వడం వల్లే రమేష్ మృతి చెందాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు రమేష్ శవాన్ని తహసీల్దార్ వీరవసంతరావు సమక్షంలో పోలీసులు శుక్రవారం వెలికితీసి నెల్లూరు జీజీహెచ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్లుతో శవపరీక్ష చేయించారు. ఎస్సై బీ మస్తానయ్య, పోలీసులు పాల్గొన్నారు.

వికసిత్ సంకల్ప యాత్ర

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: పట్టణంలోని డీఎల్ఎన్నార్ ఉన్నత పాఠశాలలో వికసిత్ సంకల్ప యాత్రను శుక్రవారం నిర్వహించారు. నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, కౌన్సిలర్లు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా..ఉల్లాసంగా



మనుబోలు: ట్రోఫీ అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పొదలకూరు: విజేతలను అభినందిస్తున్న ఎంపీడీఓ

పొదలకూరు : స్థానిక డీఎన్నార్ జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి క్రీడా పోటీలను శుక్రవారం నిర్వహించారు. సచివాలయ స్థాయిలో ప్రతిభకనబర్చిన క్రీడాకారులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని సత్తా చాటారు. అనంతరం మండల స్థాయి విజేతలను ఎంపీడీఓ నగేష్‌కుమారి అభినందించారు.

హోరాహోరీగా క్రికెట్ పోటీలు

కోవూరు : స్థానిక కొత్తూరులోని శ్రీవెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి క్రికెట్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. శుక్రవారం జరిగిన పోటీల్లో రాణించి కోవూరు-1, కోవూరు-2, పడుగుపాడు-2, పోతిరెడ్డిపాళెం-1 సచివాలయ జట్లు సెమీఫైనల్స్‌కు చేరుకున్నాయి. ఈ జట్లకు శనివారం సెమీఫైనల్స్, ఫైనల్ పోటీలు జరుగుతాయని ఎంపీడీఓ శ్రీహరి తెలిపారు. ఉదయం 9 గంటలలోపు నాలుగు జట్ల క్రీడాకారులు క్రీడా ప్రాంగణానికి చేరుకోవాలని సూచించారు. ఎంఈఓ రహీం, పీడీలు దేవిక, రమేష్‌బాబు, పీఈటీలు వెంకటసుబ్బమ్మ, అజయ్, జాన్సన్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక, మానసికోల్లాసం

మనుబోలు: క్రీడలు శారీరక, మానసికోల్లాసానికి ఎంతో దోహదపడుతాయని మండల ప్రత్యేకాధికారి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి క్రీడా పోటీల ముగింపు సందర్భంగా స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు శుక్రవారం పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. యువతీయువకులు ఎంతో ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. గ్రామీణ స్థాయిలో యువతలోని క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు ఈ క్రీడా పోటీలు ఎంతో దోహదపడ్డాయన్నారు. మండలంలో వివిధ క్రీడలకు సంబంధించి 192 పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు తిక్కవరపు వెంకటరమణారెడ్డి, అక్కంపేట సర్పంచ్ నారపరెడ్డి కిరణ్‌రెడ్డి, మనుబోలు ఉపసర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, దాసరి భాస్కర్‌గౌడ్, జెట్టి సురేంద్రరెడ్డి, ఎంపీడీఓ ప్రసాద్, ఏఓ రవికుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమృత్ సరోవర్ లక్ష్యాలను పూర్తి చేయాలి

- డ్వామా ఏపీడీ శ్రీహరిరెడ్డి



మాట్లాడుతున్న ఏపీడీ శ్రీహరిరెడ్డి

పొదలకూరు : ఉపాధి హామీ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన అమృత సరోవర్లు, మినీ అమృత సరోవర్ల(కుంటలు) నిర్మాణ లక్ష్యాలను పూర్తి చేయాలని డ్వామా ఏపీడీ శ్రీహరిరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రాపూరు, పొదలకూరు, సైదాపురం, వెంకటాచలం, కలువాయి మండలాల ఈసీలు, ఎఫ్‌ఏలకు శుక్రవారం శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ మండలాల వారీగా ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. మినీ అమృత్ సరోవర్లకు రూ.10 లక్షలు, అమృత్ సరోవర్లకు రూ.30 లక్షల వరకు ఖర్చు చేసుకునే అవకాశం ఉందన్నారు. క్వాలిటీ కంట్రోల్ ఈఈ వేణుగోపాల్ మాట్లాడుతూ కుంటల కొలతలు, ఇతర సాంకేతిక విషయాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఓలు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో ప్రజారోగ్యానికి భరోసా



జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పరిశీలిస్తున్న ఏడీఎంహెచ్‌ఓలు

కొడవలూరు: ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజారోగ్యానికి భరోసా కల్పిస్తోందని ఏడీఎంహెచ్‌ఓలు ఖాదర్‌వలి, బ్రిజిత అన్నారు. మండలంలోని గండవరం సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. యల్లాయపాళెం పీహెచ్‌సీ వైద్యులు లీలావతి, కావ్య 400 మందిని పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఏడీఎంహెచ్‌ఓలు పరిశీలించి వైద్యసేవలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సమస్యలకు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పరిపూర్ణ పరిష్కారం లభిస్తోందన్నారు. అందువల్ల జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎక్కడ జరిగినా అనూహ్య స్పందన లభిస్తోందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష సేవలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఎంఎల్‌హెచ్‌పీ రోజ్‌మేరీ, హెచ్‌ఏ ఎం సురేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అంబేడ్కర్ జీవితం ఆదర్శప్రాయం



బుచ్చిరెడ్డిపాళెంలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ సుప్రజ, నాయకులు



కొడవలూరు: జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న వీరి చలపతిరావు

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ జీవితం ఆదర్శప్రాయమని నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ పేర్కొన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఆధ్వర్యంలో విజయవాడలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సందర్భంగా నగర పంచాయతీ పరిధిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి చైర్‌పర్సన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుల వివక్ష, అంటరానితనం వంటి సామాజిక సమస్యలపై పోరాడిన గొప్ప వ్యక్తి అంబేడ్కర్ అని కొనియాడారు. ఆయన జీవితం ప్రతిఒక్కరికి ఆదర్శమన్నారు. అంబేడ్కర్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు. వైఎస్సార్‌సీపీ పట్టణ, రూరల్ కన్వీనర్లు మల్లికార్జునరెడ్డి, సీహెచ్ కౌన్సిలర్లు షకీల, ప్రమీలమ్మ, ప్రవల్లిక, నాయకులు వినోద్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు సముచిత స్థానం

కొడవలూరు: రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌కు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సముచిత స్థానం కల్పించారని డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు అన్నారు. శుక్రవారం విజయవాడలో సామాజిక న్యాయ మహాశిల్పాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మండలం నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అంబేడ్కర్ వారసులు మూడు బస్సుల్లో తరలివెళ్లారు. నార్తురాజుపాళెంలో బస్సులను వీరి చలపతిరావు జెండా ఊపి కదిలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పీ సుబ్రహ్మణ్యం, ఎంపీపీ జీ జ్యోతి, ఎంఈఓ ఎస్ అంకయ్య, సర్పంచ్ బీ సుప్రియ, ఎంపీటీసీ ఎస్ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు జీ జాలయ్య, రాధాకృష్ణ, మండల రిసోర్స్ కోఆర్డినేటర్ వీ మనోజ్‌కుమార్, నాయకులు బండి పెంచలయ్య, బొచ్చు శ్రీనివాసులు, జీ సునీల్, అల్లం సత్యంయాదవ్, ఆర్ వేణు పాల్గొన్నారు.

ఇందుకూరుపేట: విజయవాడలో శుక్రవారం జరిగిన సామాజిక న్యాయ మహాశిల్పం ఆవిష్కరణ కార్యక్రమానికి మండలం నుంచి పలువురు తరలివెళ్లారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అంబేడ్కర్ వారసులు బయలుదేరి వెళ్లారు.

కోవూరు : విజయవాడలో శుక్రవారం జరిగిన సామాజిక న్యాయ మహాశిల్పం ఆవిష్కరణ కార్యక్రమానికి కోవూరు నుంచి పలువురు తరలివెళ్లారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అంబేడ్కర్ వారసులు మూడు బస్సుల్లో బయలుదేరి వెళ్లారు. ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు జాతీయ రహదారిలోని వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ మండల యువజన విభాగం అధ్యక్షుడు ఎం చిరంజీవి బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీహరి, ఇనమడుగు సర్పంచ్ ప్రమీలమ్మ, నాయకులు అంజనారావు, కే ప్రసాద్, జగన్, వెంకటేశ్వరరావు, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



కోవూరులో..



ఇందుకూరుపేటలో..